
సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
శనివారం, జూన్ 22, 2024
డిజిటల్






# యోగా సాధనతో సకారాత్మక ఆలోచనలు

## ప్రధాని నరేంద్రమోదీ





Press Note No. 83 Date: 21.06.2024

**INSPECTOR OF POICE, SURARAM P.S. CYBERABAD COMMISSIONERATE IN ACB NET**

On 21.06.2024 at 1815 hrs the AO: Sri Akula Venkatesham, Inspector of Police, Suraram Police Station, Cyberabad Commissionerate was caught by ACB, Rangareddy Unit when he demanded **Rs 5,00,000/-** and accepted **Rs 1,00,000/-** partial amount from the complainant Sri Ratnakaram Sai Raju R/o Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District for showing official favour i.e. " to allow the complainant to do development work in his land situated at Gajularamaram Village, Qutbullapur Mandal, Medchal-Malkajgiri District". AO has already accepted **Rs 2,00,000/-** as reward, to restrain from opening the rowdy sheet against the same complainant. The Accused Officer thereby performed his public duty improperly and dishonestly.

The bribe amount was recovered from the AO at his instance and the contact portion i.e. bed sheet and pillow cover in his ante room yielded positive in chemical test.

The AO: Sri Akula Venkatesham, Inspector of Police, Suraram Police Station, Cyberabad Commissionerate is being arrested and produced before the Hon'ble Ist Addl. Special Judge for SPE and ACB cases, Court at Nampally, Hyderabad. The Case is under investigation.

**CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)**

In case of demand of bribe by any public servant, the public are requested to contact Toll Free Number of A.C.B, i.e 1064 for taking action as per law.

P.R.O.
Anti Corruption Bureau,
T.G., Hyderabad

## ఏసీబీ వలలో చిక్కిన సీఐ వెంకటేశం

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : సైబరాబాద్ పరిధి సురారం పోలీస్టేషన్ సిఐ వెంకటేశం ఏసీబీ వలలో చిక్కారు. ఓ కేసు విషయంలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సిఐ వెంకటేష్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు సిఐ బంధువుల ఇళ్లలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు,సిఐ వెంకటేశం ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు,కేసు పూర్తి విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ


WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

# యోగా సాధనతో సకారాత్మక ఆలోచనలు

## ప్రధాని మోదీ





**శ్రీనగర్ :** ప్రపంచ యోగా గురుగా భారత్ మారిందని ప్రధాని మోదీ అన్నారు. యోగా ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతున్నదని చెప్పారు. యోగా సాధన వల్ల సకారాత్మక ఆలోచనలు వస్తాయని తెలిపారు. యోగా, ధ్యానంతో మన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు ఒడ్డున ఉన్న షేర్–ఏ–కశ్మీర్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద జరిగిన అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో 50 వేల మంది పాల్గొన్నారన్నారు. శ్రీనగర్‌లో ఒక శక్తి ఉందని, యోగా ద్వారా దానిని మరింత పెంచుకోవచ్చని తెలిపారు. గత పదేండ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు.

2014లో తొలిసారి తాను అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించానన్నారు. భారతదేశ ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతిచ్చాయని చెప్పారు. ఇదొక రికార్డు అని తెలిపారు. అప్పటి నుంచి యోగా దినోత్సవం సరికొత్త రికార్డులు సృష్టిస్తూనే ఉందన్నారు. విదేశాల్లో యోగా చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని వెల్లడించారు. యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. జర్మనీలో ప్రస్తుతం కోటిన్నరమంది నిత్యం యోగా చేస్తున్నారని తెలిపారు. యోగా నేర్పే మహిళకు పద్మశ్రీ పురస్కారం కూడా దక్కిందన్నారు.

మన దేశంలోని అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని చెప్పారు. యోగా.. ఇవాళ కోట్ల మందికి దైనందిన కార్యక్రమైంది. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనను అడిగారని వెల్లడించారు. యోగా వల్ల శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయన్నారు. నేడు పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని కోరుతున్నానని చెప్పారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం నలుమూలలా యోగా చేస్తున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



### ఇల్లంతకుంటలో..

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట ) :** వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా యోగదినోత్సవ వేడుకలు మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్‌లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ఆందోళనలు దూరం అవుతాయని ఉపాద్యాయులు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి. ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో యోగాసనాలు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ" సందర్భంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక గీతా విద్యాలయంలో నిర్వహించిన యోగా డే సెలబ్రేషన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం డాక్టర్.బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయింది. నిత్యం ఆసనాలు వేయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని తమ జీవనంలో భాగం చేసుకుంటున్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉంది కాబట్టే, యోగాకి ప్రత్యేకంగా ఓ రోజుని అంకితం చేశారు. కార్యక్రమంలో జిలా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గదాసు రాజేందర్, మ్యాదరి అశోక్, రాపర్తి రాజ్ కుమార్, మామిడాల రాజగోపాల్, గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంక్ ముందు ఉండాలి

- సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు
- సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ పాలకవర్గానికి అభినందనలు





**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాష్ట్రంలోని సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ప్రగతిలో ముందు వరుసలో ఉండాలని సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం పద్మశాలి కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన అర్బన్ బ్యాంక్ పాలకవర్గానికి అభినందన సభ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని సహకార రంగంలో 47 బ్యాంకులలో సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ప్రత్యేకమైనదన్నారు. సహకార రంగంలో నిలక్షణమైన అర్బన్ బ్యాంకు అభివృద్ధి పథంలో నడిచేలా చూడాలని కోరారు. చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డాగట్లా మురళి తోపాటు గెలుపొందిన డైరెక్టర్లు శాలువా కప్పి మెమొంటో అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ కళ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాట్లాడకుండానే పోయిండు

**పద్మశాలి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత**



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసేందుకు వెళ్తే మాట్లాడకుండానే పోయిండని పద్మశాలి సంఘం మహిళా విభాగం నాయకురాలు కాముని వనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అర్బన్ బ్యాంక్ పాలకవర్గ అభినందన సభ హాజరైన కేటీఆర్ ను కలిసేందుకు పద్మశాలి సంఘం ప్రతినిధులు, మహిళా విభాగం ప్రతినిధులు ప్రయత్నించగా అర్జెంటు పని ఉందంటూ మాట్లాడకుండానే వెళ్ళిపోయారని అన్నారు. గతంలో మార్కండేయ దేవాలయం నిర్మాణ విషయంలో గుడి ముందు ఉన్న స్థలాన్ని విరాళంగా ఇప్పిస్తానని చెప్పారన్నారు. ఈ విషయంలో ఎప్పుడు కేటీఆర్ ను కలిసేందుకు ప్రయత్నించిన దాటవేస్తూ వస్తున్నారని పద్మశాలి సంఘం పక్షాన ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోలి వెంకటరమణ, పలువురు ప్రతినిధులతోపాటు మహిళ విభాగం నాయకురాల్లు పాల్గొన్నారు.

## పాత విధానంలోనే డెత్ సర్టిఫికెట్ జారీ చేయాలి

**ప్రభుత్వ ఉద్యోగుల సంతకాల తప్పనిసరి నిబంధన తీసేయాలి**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పాత విధానంలోనే డెత్ సర్టిఫికెట్ జారీ చేయాలని పౌర సంక్షేమ సమితి సభ్యులు సిరిసిల్ల పురపాలక సంఘం కమిషనర్ వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మునిసిపల్ ద్వారా ఇస్తున్న డెత్ సర్టిఫికెట్ దానికి ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలు తప్పనిసరి చేయడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెత్ సర్టిఫికెట్ ధ్రువీకరణకు గవర్నమెంట్ ఉద్యోగుల సంతకాలు తీసివేయాలన్నారు. ఎప్పటి మాదిరిగానే గవర్నమెంట్ ఉద్యోగుల సంతకాలు లేకుండానే డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు సంతకాలు పెట్టినా కూడా.. మున్సిపల్ సిబ్బంది వెళ్లి చనిపోయిన వారి ఇంటికి వెళ్లి అన్ని ఆధారాలు సాక్ష్యాలు సేకరించిన తర్వాతనే సర్టిఫికెట్ జారీ చేస్తారన్నారు. కాబట్టి మీ ఉద్యోగుల రిపోర్టు ఆధారంగానే డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ధ్రువీకరణ చిన్న తరగతుల నిరుపేదలకు చాలా కష్టంగా ఉందన్నారు. దానిని వెంటనే విరమించుకోవాలని కోరారు. దహన సంస్కారాల రిసిప్ట్ పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యంకారు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి కుసుమ గణేష్ కోశాధికారి చిప్ప దేవదాస్ సభ్యులు చీకోటి అనిల్ వేముల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.





## బోర్లను ప్రారంభించిన కొలను

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ లక్ష్మి నగర్ కాలనీలో నీటి సమస్య తీర్చేందుకు వేసిన బోర్లను శుక్రవారం కొలను హనుమంత్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ కాలనీ లక్ష్మి నగర్ ప్రాంతవాసులు తన దగ్గరికి వచ్చి మాకు నీటి సమస్య బాగా ఉందని హనుమంత్ రెడ్డి దృష్టి కి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి సీఎం సహాయ నిధి నిధుల స్పెషల్ డెవలప్మెంట్ ద్వారా ఐదు లక్షలు మంజూరు చేయించి నీటి సమస్యను తీర్చమని అన్నారు తమ నీటి సమస్యను తీర్చినందుకు కాలనీవాసులంతా కొలను హనుమంతు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, 13 వ వార్డు కౌన్సిలర్ నర్సారెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్ సాల్మన్ రాజు, దళిత సంఘాల నాయకులు నారాయణ, సంజీవరెడ్డి, శివ, నర్సింగరావు, రాజు ,వెంకటేష్ ,షరీఫ్, గౌస్ భాయ్, నయీమ్, మహిళా నాయకులు మధులత, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నీట్ అవకతవకలపై ప్రధాని స్పందించక పోవడం విచారకరం

**టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరమనీ, తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కోరుట్లలో శుక్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మెడికల్ అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారనీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు ఇప్పటివరకూ నోరు విప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఎద్దేవా చేశారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ అంశాలు విద్యార్థులను తీవ్రంగా కలవరపెడుతున్నాయన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే రూ.300 కోట్ల అక్రమాలు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** మైనింగ్ పేరుతో రూ.300 కోట్ల మేర అక్రమాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్పడ్డారని ఈడీ స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న ఎమ్మెల్యే ఇల్లు, ఆఫీసులపై మనీ లాండరింగ్, హవాలా అనుమానాల నేపథ్యంలో ఈడీ ఏక కాలంలో సోదాలు జరిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోదాలు పూర్తి కావడంతో ఈడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మైనింగ్ పేరుతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని .రూ. 300 కోట్ల మేర అక్రమాలు జరిగాయని తెలిపింది. ప్రభుత్వానికి రూ. 39 కోట్లు నష్టం చేకూర్చారని, బ్యాంక్ అకౌంట్లలో అక్రమ లావాదేవీ లను గుర్తించామని తెలిపింది. అక్రమ మార్గంలో కూడ బెట్టిన డబ్బుతో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారని. సోదాల సందర్భంగా రూ. 19 లక్షలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించింది.



## ఘనంగా జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

తెలంగాణ ప్రభ (కోరుట్ల) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కత్తిరించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని నిరాశ్రయులకు కాంగ్రెస్ నాయకుడు చిట్ మెల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎం ఏ నయిం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా, వెంకటస్వామి, నేమూరి భూమయ్య, శ్రీరాముల అమరేందర్, చెట్లపల్లి రంజిత్ కుమార్, సోగ్రాభి, అరె వెంకట్, చింత రూప లత, షేక్ చాంద్ యూసఫ్, రిజ్వాన్, సత్యనారాయణ, నజ్జు, రియాజ్,ఎండి రహీం, ఎండి జానీ బాయ్, మ్యాకల నరసయ్య, గడ్డం వెంకటేష్ గౌడ్, ఎంబేరి సత్యనారాయణ, తునికి సాయి కృష్ణ, గడ్డం సాయి కృష్ణ, మచ్చ కవిత, తుపాకులభాజన్న, ఓలెపు రాజేష్, పెరుమాండ్ల వెంకటేష్, గడిల అశోక్, మహిపాల్ రెడ్డి, దుబ్బాక అరుణ్, యాకూబ్, విజయ్ కుమార్, అల్లాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం వితరణ

తెలంగాణ ప్రభ (కోరుట్ల) : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదినం పురస్కరించుకొని కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో ఉన్న నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, చిట్ మెల్లి రంజిత్ గుప్తా, వృద్ధాశ్రమ నిర్వహణ బాధ్యులు మహిపాల్ రెడ్డి ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

## ఎస్పీ అశోక్‌కుమార్

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- గంజాయి రవాణా, విక్రయాలపై పూర్తిస్థాయిలో నిఘా



తెలంగాణ ప్రభ (కోరుట్ల) : జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్పి మాట్లాడుతూ... జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావు , విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు. మహిళలు రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా పోకిరిలా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు షీ టీమ్ పనిచేస్తుంది. మహిళల రక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

**మహిళలు, విద్యార్థినులు వేదిస్తే కఠినంగా వ్యవహరిస్తాం**


షీ టీం ఫోన్ నెంబర్( 8712670783) తెలిసేలా ఏర్పాటు చేశాం. ఆకతాయిలా వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు, విద్యార్థినిలు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికపై పోలీస్ స్టేషన్ల వారీగా నిరంతరగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ నేరాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి బారిన పడిన యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి అన్నారు. సైబర్ నేరస్తులు కొత్త విధానాలు కొత్త మార్గాలను అనుసరిస్తూ ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారు వాటినీ అరికట్టేందుకు ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా అన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఫైనాన్స్ లు నిర్వహించిన ,సామాన్యుల నుంచి అధిక వడ్డీ వసూలు చేసిన చట్టపరమైన చర్యలకు వెళ్తాం.

**వడ్డీ వ్యాపారులు వేధిస్తే చర్యలు**

వడ్డీ వ్యాపారులు వేధిస్తే బాధితులు నేరుగా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. జిల్లా నుంచి గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలి ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతాం. బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేస్తాం.

# జాతీయస్థాయికి పవర్‌లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్





తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల విద్యార్థి జక్కని హేమంత్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తయారుచేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ఎగ్జిబిట్ ఇన్స్పైర్ మానాక్ జాతీయ స్థాయికి ఎంపికైంది. నేతన్నల కష్టాలకు పరిష్కారం చూపేది గా తయారుచేసిన ఈ ఎగ్జిబిట్ గతంలో పలువురి మన్ననలు పొందింది. ఈరోజు జాతీయస్థాయికి ఎంపిక కావడంపై జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ విద్యార్థిని, గైడ్ టీచర్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయస్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమన్నారు.

